


# ఆఖరి మలుపు

కేశిరాజు ఫణిప్రసాద్

సాయంత్రం అయిదు గంటలు! నేనూ, రామకృష్ణా, సత్యనారాయణస్వామి కొండ మీద కూర్చుని ఆ పరిసరాల ప్రశాంతమైన వాతావరణంలో మా జ్ఞాపకాలను పంచుకుంటున్నాం.

"ఒరేయ్! చందన అప్పటికీ ఇప్పటికీ అనకాపల్లి చెప్పుకునేటంతగా మారలేదు" అన్న రామకృష్ణ మాటకు, అవునని తలూపాను. నేనూ, రామకృష్ణా, చిన్నప్పటి నుండి అనకాపల్లిలో పెరిగాం. ఏటిగట్టుకి దగ్గరున్న రామాలయానికి పొద్దుటే వెళ్లటం, దేవుడికి నమస్కరించి పక్కనే ఉన్న స్కూలుకెళ్లటం మా ఇద్దరికీ అలవాటు.

మేము ఉంటున్నది కూడా స్కూలుకి దగ్గరే ఉన్న గాంధీనగర్‌లో. ఎదురుబదురిళ్లు. స్కూలు చదువు, కాలేజీలో గ్రాడ్యుయేషన్, ఇద్దరం అనకాపల్లి కాలేజీలోనే పూర్తి చేశాము. మధ్యతరగతి కుటుంబం వాళ్లం. గ్రాడ్యుయేషన్ పూర్తవ్వగానే, అనకాపల్లి కాలేజీలోనే మా పెద్దవాళ్లు మాకు క్లర్కు ఉద్యోగాలిప్పించారు. అప్పటి రోజులు కాబట్టి, స్నేహాలూ, పరిచయాలూ, విలువలూ, మాటల వల్లా, సహాయాల వల్లా గౌరవింపబడేవి.

రామకృష్ణ స్వతహాగా తెలివైనవాడు. రెండు సంవత్సరాలకే కాలేజీలో హెడ్ క్లర్కు అయ్యాడు. మరో ముఖ్యవిషయం కూడా ఉంది. మా చెల్లెలు జానకిని, రామకృష్ణ ఇష్టపడి పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు మేము బావామరుదులం. కాని మా ఇద్దరి మధ్యా స్నేహం ఎప్పుడూ తన ప్రాముఖ్యాన్ని నిలబెట్టుకుంటోంది.

రామకృష్ణ కాలేజీ తెలుగు మీటింగ్‌లకు ప్రిన్సిపాల్‌గారితో తప్పనిసరిగా వెడుతూండేవాడు. మీటింగ్ తాలూకు ఫైల్స్, ఒక వారం రోజులు ముందుగా తయారుచేసి ప్రిన్సిపాల్ గారికి చూపించేవాడు. "ఇదిగో రామకృష్ణా, ఫైల్స్‌ని చూసి నేను సంతకం పెట్టడం వరకే నా పని, మీటింగ్‌లో అడిగే వాటన్నింటికీ, నువ్వు నాకు చెప్పాలి. అవే నేను వాళ్లకూ చెపుతాను" ప్రిన్సిపాల్‌గారి నమ్మకం.

"చంద్రశేఖరం, జీతాలు తీసుకుంటున్నాం కదా అని మనం పని చెయ్యకూడదు. మనం చేసే ప్రతీ పనికీ, మంచి గుర్తింపు ఉండాలి. అంటే మన శక్తిసామర్థ్యాలు రేపటి మనం ఎదగటానికి ఉపయోగపడాలి." అంటారు ఆఫీసు పనుల్లో నాక్కూడా మెలకువలు నేర్పించేవాడు. ఆఫీసులో నన్ను పూర్తి పేరుతో పిలిచేవాడు, రామకృష్ణ నాకు ఆదర్శం అని ఎంతో గర్వంగా అనుకుంటుంటాను.

"చందూ. హఠాత్తుగా ఆలోచనల్లో మునిగిపోయావు. ఏమిటిరా విషయం?" అని నన్ను కుదుపుతూ అడిగాడు. వెంటనే ప్రస్తుతంలోకి వచ్చాను.

"అబ్బే, ఏవేవో జ్ఞాపకాలు" అన్న నన్ను చూస్తూ, "అవునురా జ్ఞాపకాలు స్పృశిస్తుంటే మనసుకెంతో హాయిగా ఉంటుంది..." రామకృష్ణ మాటలు.

కశింకోట రైల్వే స్టేషన్‌లో రైలు కొన్ని క్షణాలు ఆగి, తిరిగి బయలుదేరింది. అది చూస్తూ ఉండిపోయాను. మళ్లీ నాలో మరో జ్ఞాపకం!

ప్రిన్సిపాల్ గారికి రామకృష్ణ మీద నమ్మకంతో పాటు, అభిమానం కూడా ఉంది. అందుకు నిదర్శనంగా ఒక సంఘటన జరిగింది. తిరుపతి యూనివర్సిటీలో రిజిస్ట్రార్ పోస్ట్‌కి ప్రిన్సిపాల్ గారు ఇంటర్వ్యూకి వెడుతూ, రామకృష్ణని కూడా తనతో తీసుకెళ్లారు. ఇంటర్వ్యూలో ఎటువంటి విషయాలు అడుగుతారో, తనకున్న అనుభవంతో రామకృష్ణ ఆయనకు చెప్పాడు. ప్రిన్సిపాల్‌గారు తిరుపతి యూనివర్సిటీ రిజిస్ట్రార్ అయ్యారు. మరో ఆరు నెలలకి, అదే యూనివర్సిటీలో సెక్షన్ సూపరిడెంట్‌గా వచ్చి చేరమని, రామకృష్ణకి పిలుపు వచ్చింది. కాలేజీ నుంచి యూనివర్సిటీకి వెళ్లిపోయాడు రామకృష్ణ. అటు తరువాత స్వయంకృషితో రామకృష్ణ ఉద్యోగరీత్యా ఎంతో ఎత్తుకి ఎదిగాడు.

మళ్లీ ఇరవై సంవత్సరాల తరువాత, ఇవ్వాళ ఉదయం అనకాపల్లి వచ్చాడు. రామకృష్ణ ఇక్కడికి రావటానికి ఒక ప్రత్యేకకారణం ఉంది. సందర్భం కోసం ఎదురుచూస్తున్నాను.

మరునాడు ఆదివారం. మా బావ రామకృష్ణతో మాట్లాడాలి. నేను ఇలా అనుకోవడానికి ముఖ్యమైన కారణం ఉంది.

మాటిమాటికీ "ఉద్యోగం చెయ్యాలంటే, విసుగ్గా ఉంది. వీలైతే వి.ఆర్.ఎస్.కి అప్లయి చేద్దామనిపిస్తోంది" అని మా చెల్లెలు, రామకృష్ణలో వచ్చిన మార్పు గురించి నాకు ఉత్తరం రాసింది. మా బావ స్వభావం నాకు పూర్తిగా తెలుసు. ఎటువంటి విషయంలోనూ తొందరపడడు. మరి ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నాడు? మా చెల్లెలి ఉత్తరంలోని మాట గుర్తుకొచ్చింది. మళ్లీ ఆలోచిస్తున్నాను.

"మావయ్యా, నాన్నగారికి ఆఫీసులో మంచి పేరుంది. ఆయన

మాటకు అందరూ అవునంటారు. ఆయన రిటైర్మెంట్ మరో అయిదు సంవత్సరాల తరువాత. మరి ఉద్యోగం లోంచి తప్పుకోవాలని ఎందుకు అనుకుంటున్నారో తెలియదు. నాన్న గారితో మాట్లాడదామనుకుంటే, ఎంత పెద్ద వాడినై ఉద్యోగం చేస్తున్నా, కొడుకుగా నాకు అంత ధైర్యం లేదు. అంతే కాదు, నా కొడుకు నా ఉద్యోగవిషయంలో ఎందుకు జోక్యం చేసుకోవాలి? అనుకుంటే అభిప్రాయభేదాలు వస్తాయేమోననే భయం." నా మేనల్లుడు నాతో ఫోనులో మాట్లాడి బాధపడిన విషయం కూడా, అదే క్షణంలో నాకు స్ఫురణకొచ్చింది.

మరి కాస్సేపటికి, కాలేజీ మధ్యలో కొచ్చి నిలబడ్డారు. జాతీయపతాకం ఎగరేసే చోటు! "ఆగస్టు పదిహేను. జనవరి ఇరవై ఆరు. ఆ రోజుల్లో మనం జరుపుకున్న వేడుకలు" రామకృష్ణ మాటలు వినగానే, అక్కడున్నవాళ్లందరూ పరవశంతో చప్పట్లు కొట్టారు. ఇవి మామూలు చప్పట్లు కావు! మనిషిలో జ్ఞాపకాలకు మనసులో మేలుకున్న ఊసుల సందడి! ఎందుకో కాలేజీని పరిశీలనగా చూశాడు రామకృష్ణ. "భరద్వాజా. నీకు గుర్తుండే ఉంటుంది. అప్పట్లో మనం పని చేసే చోట కేవలం రెండు గదులే ఉండేవి. మిగతావన్నీ పాకలే. తాటిపాకల్లో స్టూడెంట్స్ కూర్చుని చదువుకునేవారు. అప్పుడు నడవటానికి సరైన దారి ఉండేది కాదు."

"ఏమిటిరా మిత్రమా, ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నావు?" అంటూ లోపలి నుంచి రామకృష్ణ వచ్చాడు.

ఒకసారి పరిశీలనగా చూశాను. మంచి మూడ్‌లో ఉన్నాడు. నేను అనుకుంటున్న సంగతి మాట్లాడాలి. ఇదే మంచి అవకాశంఅనుకుంటున్నాను.

"ఒరేయ్ చందూ, నీకెదురుగా కూర్చున్న నీ బాల్యస్నేహితుడు, పైగా మీ ఊరికి వచ్చినవాడిని పట్టించుకోకుండా, మాట్లాడకుండా కూర్చున్న నిన్ను ఏమనాలిరా?" భుజాలు పట్టుకుని కుదుపుతూ మరీ నిలదీస్తున్నాడు.

"అబ్బే, అలాంటిదేమీ లేదురా బావా! నీతో ఒక విషయం మాట్లాడాలి. అందుకే.."

"చూడు, మనం ఎప్పుడైనా తీరుబడిగా మాట్లాడుకోవచ్చు. నేను ఇన్నేళ్ల తరువాత అనకాపల్లి వచ్చాను. అందుకు ఒక ప్రత్యేకత ఉంది" స్థిరంగా మాట్లాడాడు.

గేటు తీసిన చప్పుడైంది. అటు వైపు చూశాం. మాట్లాడటానికి వీలుపడడం లేదు.

"రామకృష్ణా! నువ్వు అనకాపల్లి వచ్చావని తెలిసి, నిన్ను చూడాలనే ఆరాటంతో మేమందరం నీ దగ్గరకే వచ్చాం!" భరద్వాజ, రామకృష్ణని ఆప్యాయంగా కౌగలించుకున్నాడు.

భరద్వాజ, రామకృష్ణ ఒకే ఈడువారు. ఒకరి కొకరు ఆప్తులు. మిగిలినవాళ్లు కూడా బావ మీద ఎంతో అభిమానం ఉన్నవాళ్లు.

"రామకృష్ణా, ఇన్నేళ్ల తరువాత మళ్లీ నిన్ను చూస్తే ఎంతో సంతోషంగా ఉంది. ఆ రోజుల్లో నువ్వు చెప్పినట్టుగా పనిచేస్తూ, నీ వల్ల ఆఫీసులో మాకంటూ ఒక ప్రత్యేకతా, మంచి పేరూ తెచ్చుకున్నాం." ముకుందంగారు.

ముకుందంగారు వయసులో మా బావ కంటే కొంచెం పెద్ద. అయినా మా బావ మాటంటే ఆయనకి మంచి గురి. "గురువు గారూ!" అంటూంటాడు. ఆఫీసు పనిలో రామకృష్ణ దగ్గర మెలకువలు నేర్చుకొన్నవాళ్లందరిలో నేనూ ఉన్నానుఅనుకున్నప్పుడల్లా నా మనసు కెరటంలా ఎగిసిపడుతుంది.

"రామకృష్ణా, నీలాంటి మనిషి మళ్లీ మన కాలేజీలోకి రాలేదు. నీ స్వభావం ఉన్న వ్యక్తి ఇక వస్తాడని కూడా అనుకోలేము." భరద్వాజ మాటల్లో అక్కడున్న వాళ్లందరి అభిప్రాయం.

"అవునయ్యా రామకృష్ణా! ఇన్నేళ్ల తరువాత నువ్వు రావటం, మన కాలేజీకి వరుసగా రెండు రోజులు సెలవులు రావటం, కలిసొచ్చినట్టుగా ఉంది. నువ్వు మన కాలేజీకి రావాలి." ముకుందం అభిమానంతో పిలుస్తున్నాడు.

"రామకృష్ణా, అప్పట్లో ఈ కాలేజీలో మనం కలిసి పనిచేసిన రోజుల్నీ, జ్ఞాపకాలనూ పంచుకుందాం. మనం కలిసి ఒక రోజు గడుపుదాం." తిరుపతిలో రిటైరై అనకాపల్లిలో స్థిరపడిన ప్రిన్సిపాల్ శర్మగారు ప్రత్యేకంగా పిలుస్తున్నారు.

ఒక పక్క కృతజ్ఞతా, మరో పక్క ఆత్మీయతా కలిసి పిలుస్తున్న పవిత్రక్షణాలు!

జ్ఞాపకం, జ్ఞాపకాలు. కాలం విలువను తెలియచేస్తాయి. నిజం! కాలేజీలో రామకృష్ణ అడుగుపెట్టగానే అనూహ్యమైన చైతన్యం. రామకృష్ణ ఎన్నో ఏళ్ల క్రితం అనకాపల్లి కాలేజీలో పని చేశాడు. ఒక మనిషి జ్ఞాపకం, కాలేజీ తన గుండెలో పదిలంగా దాచుకుంది. అతను వెళ్లగానే అతన్ని తెలిసినవాళ్లూ, అతనికి తెలిసినవాళ్లూ, ఎదురొచ్చారు. రామకృష్ణకి ఇంత కన్నా మకేం కావాలి? అందరినీ పలకరిస్తున్నాడు అభిమానుల పులకింతల మధ్య రామకృష్ణ!

రామకృష్ణ, కాలేజీలో తను పనిచేసిన ప్రతి చోటినీ వెతుక్కుని మరీ తిరుగుతున్నాడు. ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కొక్క అనుభవం. ప్రతీ అనుభవం వెనక ఎన్నెన్ని కష్టాలు కలిసి పంచుకున్నాం. తను మాట్లాడుతున్నాడు. తోటివారితో మాట్లాడిస్తున్నాడు. కష్టాలూ, కన్నీళ్లూ, పగళ్లూ, రాత్రులూ, సమయం, సందర్భం, ఇవన్నీ ఒక్కొక్కరి మనసు లోంచీ వ్యక్తమవుతున్న క్షణాలు!

మరి కాస్సేపటికి, కాలేజీ మధ్యలో కొచ్చి నిలబడ్డారు. జాతీయ పతాకం ఎగరేసే చోటు! "ఆగస్టు పదిహేను. జనవరి ఇరవై ఆరు. ఆ రోజుల్లో మనం జరుపుకున్న వేడుకలు" రామకృష్ణ మాటలు వినగానే, అక్కడున్నవాళ్లందరూ పరవశంతో చప్పట్లు కొట్టారు. ఇవి మామూలు చప్పట్లు కావు! మనిషిలో జ్ఞాపకాలకు మనసులో మేలుకున్న ఊసుల సందడి!

ఎందుకో కాలేజీని పరిశీలనగా చూశాడు రామకృష్ణ. "భరద్వాజా, నీకు గుర్తుండే ఉంటుంది. అప్పట్లో మనం పని చేసే చోట కేవలం రెండు గదులే ఉండేవి. మిగతావన్నీ పాకలే. తాటిపాకల్లో స్టూడెంట్స్ కూర్చుని చదువుకునేవారు. అప్పుడు నడవటానికి సరైన దారి ఉండేది కాదు."

రామకృష్ణ మాటలకు భరద్వాజ అవునని మరో జ్ఞాపకం గుర్తుచేశాడు.

అక్కడి నుండి కదిలి రామకృష్ణ, తను కూర్చున్న గదిలోకి వెళ్లాడు. ఎక్కడికక్కడ కొత్త ఫర్నిచరే. అందమైన బీరువాలు. వాటి వైపు చూస్తూ, "ఈ గదిలో నేనూ, మా చంద్రశేఖరం పక్కపక్కనే కూర్చునేవాళ్లం. నేను కూర్చున్న ఆ కుర్చీ ఇప్పుడు ఉండదు. ఎలా ఉంటుంది? పాతబడి విరిగిపోయి వుంటుంది..." తనలో తను అనుకుంటున్నట్టుగా పైకే అన్నాడు. అతని లోంచి ఒక నిట్టూర్పు.

"అయ్యగోరూ, మీరు కూర్చున్న కురిసీ ఇదిగోనండి..." అంటూ ఒక ముసలతను కుర్చీని తీసుకొచ్చి, దాని మీద రామకృష్ణని కూర్చోపెట్టాడు.

మా అందరిలో ఆశ్చర్యం! మాటలకందని ఆశ్చర్యం!! కుర్చీలో కూర్చుని మళ్లీ లేచి, "అప్పలరాజూ, ఎలా ఉన్నావు, బాగున్నావా?" అంటూ రామకృష్ణ, అతన్ని కౌగలించుకున్నాడు.

రెండు మనసుల్లోని జ్ఞాపకాలూ, పరస్పరం స్పందిస్తున్నాయి. నిజానికి అప్పలరాజు దాచుకున్నది కుర్చీని కాదు... ఒక వ్యక్తి అపు

రూపమైన జ్ఞాపకాన్ని!

"అప్పుడు మన ఉద్యోగులందరం ఇక్కడే పాకల్లో కాపరముండే వాళ్లం" అంటూ, కిటికీ లోంచి చూశాడు రామకృష్ణ. ఇపుడు అక్కడ క్వార్టర్సు కట్టారు. వెరీ గుడ్! పాకల్లో ఉన్నవాళ్లు క్వార్టర్స్‌లో ఉంటున్నారన్నమాట. ఎందుకో అప్పుడెవరూ మాట్లాడలేదు.

"రామకృష్ణా, నువ్వన్నమాట నిజమే కాని, మన జ్ఞాపకాల కోసం అన్నట్టుగా ఒక్క పాక మాత్రం ఇంకా ఉంది."

భరద్వాజ మాటలకు వెంటనే, "ఎందుకని? అక్కడున్న వాళ్లెవరూ?" ఆరాటంగా అడిగిన రామకృష్ణకి, "నేనే బాబయ్యా" అప్పలరాజు సమాధానం.

ఇవ్వాళ ఇంతమందిలో ఉన్న నా మనసు, రామకృష్ణ మాట తీరునూ, అతని ప్రవర్తననూ పరిశీలిస్తూనే ఉంది. రామకృష్ణ మాటలు మమ్మల్నందరినీ ఉత్తేజపరుస్తున్నాయి. ఇంతకీ రామకృష్ణ ఆంతర్యం ఏమిటి? తెలియదు. తెలుసుకోవాలి... ఆరాటపడుతోంది హృదయం. మనిషి మనసుతో ప్రకృతి సైతం స్నేహబంధం ఏర్పరచుకుంటుంది. సత్యనారాయణస్వామి కొండ పరిసరాలను చూస్తూ పరవశిస్తున్న రామకృష్ణ, ఇందుకు ప్రత్యక్షోదాహరణ. మిగతావాళ్లందరూ అక్కడికొచ్చారు. అందరి వైపూ చూశాడు. అతని చూపుల్లో ఎన్నెన్నో భావాలు కలగాపులగమవుతున్నాయి.

అప్పలరాజు గురించి భరద్వాజ వివరంగా చెప్పాడు. మనసు కరిగిపోతున్నట్టుగా ఉంది. కారణం ఒక్కటేఅప్పలరాజు మా కందరికీ కావలసినవాడు.

మధ్యాహ్నం ఒంటి గంట. అందరం భోజనాలకి బయలుదేరాం. రామకృష్ణ మాట్లాడుతున్నాడు. మా అందరితో మాట్లాడిస్తున్నాడు. వాతావరణం ఆహ్లాదంగా ఉండాలని రామకృష్ణ హుషారుగా కబుర్లు చెపుతున్నాడు.

కాలేజీ బిల్డింగ్ వెనకగా ఒక పాకలో, భోజనాలకి ఏర్పాటు. పాకలో అటూ, ఇటూ చాపలు వేసి ఉన్నాయి. అరిటాకుల్లో భోజనం. కేరియర్లలో భోజనం, అరిటాకుల్లో వడ్డిస్తున్నాడు అప్పలరాజు.

"అప్పలరాజూ, ఇప్పుడు మనం అందరం కలిసి భోజనం చెయ్యాలి. ఇందుకు నువ్వు మొహమాటపడకు! ఇలా వచ్చి కూర్చో" అంటూ తన పక్కన కూర్చోపెట్టుకున్నాడు.

మనిషికి ఉండాల్సింది సహృదయం. మంచి హోదా కాదు. రామకృష్ణ పక్కన అప్పలరాజు కూర్చుంటే సహపంక్తికి నిర్వచనం ఇదే సుమా...! అన్నట్టుగా తోచింది.

భోజనాలు పూర్తయ్యాయి. అవీ, ఇవీ మాట్లాడుకుంటున్నాం.


"కాలేజీలో విశాలమైన డైనింగ్ హాలుంది. కాని ఈ పాకలో మనందరం కలిసి కడుపు నిండా అన్నం తిన్నాం. ఎంతో తృప్తిగా భోజనం చేశాం" అంటున్న రామకృష్ణ వైపు కుతూహలంగా చూస్తున్నాం.

" 'బాబుగారూ, మీరు ఇన్నేళ్ల తరువాత అనకాపల్లి ఒచ్చారు. మీరు నేను వండిన అన్నం తినాలి. నా మాట కాదనకండి' అని మన అప్పలరాజు కాలేజీకి రాగానే అడిగాడు. ఈ మాట నేనే అతనితో అనాలనుకున్నాను. ఎందుకంటే, ఒకప్పుడు ఇదే చోట, కాలేజీ కాంటీన్ ఉండేది. అప్పలరాజు ఎంతో అభిమానంగా కాఫీ, ఫలహారాలు స్వయంగా తయారుచేసేవాడు. మళ్లీ ఇన్నేళ్లకు అతని చేతి వంట రుచి చూసే అదృష్టం కలిగింది. ఇంకా చెప్పాలంటే మనందరికీ ఇది ఎంతో రుచికరమైన జ్ఞాపకం!"

సందర్భానికి తగినట్టుగా మాట్లాడిన రామకృష్ణని, ఎంత అభినందించినా తనివి తీరదు. ఈ భావాన్ని వ్యక్తం చేస్తూ అందరం అతని వైపు చూశాం.

మధ్యాహ్నం మూడు గంటలు. సమయం తెలియకుండా గడిచిపోతోంది. "నాదో చిన్న కోరిక. మీరెవ్వరూ కాదనకూడదు" హఠాత్తుగా అడిగాడు రామకృష్ణ.

మాతో పాటు మా మనసుల్ని సైతం సొంతం చేసుకున్న అపురూపమైన మనిషి. అటువంటివాడు పది అడిగినా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాం.



"మరేం కాదు. ఇప్పుడు మనందరం కలిసి కశింకోట రైల్వే స్టేషన్‌కి వెడదాం. అక్కడ మన కోసం ఎదురుచూస్తున్న మరెన్నో స్మృతులున్నాయి. రండి వెడదాం."

కశింకోట రైల్వే స్టేషన్ చుట్టూ ఉన్న చెట్లను చూస్తూ, సరదాగా అటూ, ఇటూ తిరుగుతున్నాం. జ్ఞాపకాల పరిమళం హృదయాలను పరవశింపజేస్తోంది. స్టేషన్ ఇవతల ప్లాట్‌ఫారం దాటి, అటు వైపున్న ప్లాట్‌ఫారం దగ్గరికి చేరుకున్నాం. పక్కనే సత్యనారాయణ స్వామి కొండ. అప్రయత్నంగా అక్కడ ఒక్క క్షణం నిలబడ్డాం.

"మీ కందరికీ జ్ఞాపకముండే ఉంటుంది. ఆ రోజుల్లో మనందరం పోటీపడుతూ కొండెక్కేవాళ్లం. ఇవ్వాళ కూడా అలాగే ఎక్కుదాం." రామకృష్ణ మాటలు.

ఇవ్వాళ ఇంతమందిలో ఉన్న నా మనసు, రామకృష్ణ మాట తీరునూ, అతని ప్రవర్తననూ పరిశీలిస్తూనే ఉంది. రామకృష్ణ మాటలు మమ్మల్నందరినీ ఉత్తేజపరుస్తున్నాయి.

ఇంతకీ రామకృష్ణ ఆంతర్యం ఏమిటి? తెలియదు. తెలుసుకోవాలి... ఆరాటపడుతోంది హృదయం. మనిషి మనసుతో ప్రకృతి సైతం స్నేహబంధం ఏర్పరచుకుంటుంది.

సత్యనారాయణస్వామి కొండ పరిసరాలను చూస్తూ పరవశిస్తున్న రామకృష్ణ, ఇందుకు ప్రత్యక్షోదాహరణ.

మిగతావాళ్లందరూ అక్కడికొచ్చారు. అందరి వైపూ చూశాడు. అతని చూపుల్లో ఎన్నెన్నో భావాలు కలగాపులగమవుతున్నాయి.

"మనందరం ఇక్కడి గడిపిన సాయంకాలాలెన్నో ఉన్నాయి. ఇక్కడే కలుసుకున్నాం, కబుర్లు చెప్పుకున్నాం. నవ్వులు పంచుకున్నాం. కన్నీళ్లు తుడుచుకున్నాం. ఇవాళ్టి సాయంత్రం కూడా ఇదే ప్రదేశంలో ఒక ప్రాధాన్యం సంతరించుకోబోతోంది. ఊహించగలరా?" ప్రశ్న!

(మిగతా వచ్చే వారం)